ప్రజాశక్తి

గురువారం 9 మే 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

అభివృద్ధికి దూరం..కళ్యాణదుర్గం..!

◆ నోటి మాటలుగానే హామీలన్నీ..

◆ ఈసారి ఎన్నికల హామీలిచ్చేరా ..!

◆ నేడు కళ్యాణదుర్గంకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కళ్యాణదుర్గం అంటేనే అనంతపురం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉంది. కర్నాటక సరిహద్దునున్న ఈ నియోజకవర్గం ముందు నుంచి అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటూ వచ్చింది. ఈ ఐదేళ్లలో ఈ ప్రాంతాభివృద్ధికి అనేక హామీలిచ్చారు. ఇందులో అమలు జరిగింది మాత్రం మొక్కుబడేనని చెప్పాలి. ముఖ్యమంత్రి హోదాలో వైఎస్.జగన్మోహన్‌రడ్డి ఇచ్చిన హామీలు కూడా అమలుకు నోచుకోలేదు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నాడు కళ్యాణదుర్గంకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోన్‌రెడ్డి విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగానైనా ఈ ప్రాంతాభివృద్ధి గురించి ఏ రకంగా స్పందిస్తారన్నది నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్నారు.

బటన్ నొక్కినా ఖాతాల్లో పడని డబ్బులు

భైరవానితిప్ప ప్రాజెక్టు నిర్మాణం భూసేకరణకు నిధులు విడుదల చేస్తూ పది మాసాల క్రితం ఇదే కళ్యాణదుర్గం పట్టణంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కారు. రూ.207 కోట్లు 1470 ఎకరాల భూసేకరణకు పూర్తి చేస్తామని చెప్పారు. అయితే ఇప్పటి వరకు చూస్తే రూ.80 కోట్ల వరకు మాత్రమే డబ్బులు రైతులకు జమయ్యాయి. తక్కినవి ఇప్పటి వరకు పూర్తవలేదు. పది మాసాలుగా పరిహారం కోసం రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. అంతకు మునుపు రాయదుర్గం వచ్చిన సమయంలో 2024లోపే బిటిపి ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీ ఇప్పటికీ అమలు కాలేదు. ఇకపోతే కళ్యాణదుర్గం ప్రాంతంలో అత్యధికంగా టమోటా పంట సాగవుతుంది. ధర లేని సమయాల్లో రైతులు రోడ్లపై టమోటా పంటను పడేసే పరిస్థితి ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని టమోటా ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. అదీ ఇంత వరకు ఆచరణకు నోచుకోలేదు. రూ.600 కోట్లతో ఇంటింటికీ తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తూ అప్పటి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. ఆ పనులు అంతటితోనే ఆగిపోయాయి. నియోజకవర్గంలో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. ఈ రహదారులు కొన్ని నిర్మాణం చేపడితే వాటికి సంబంధించి కూడా వంద కోట్ల వరకు ఈ నియోజకవర్గం పరిధిలోనే బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పనులు చేసిన కాంట్రాక్టర్లు ఆత్మహత్యలే శరణ్యమని విన్నవించుకున్నా ఫలితం

మిగతా 3లో

2023 సంవత్సరం జులై 7వ తేదీన రైతు దినోత్సవ బహిరంగ సభలో పాల్గొన్న జగన్మోహన్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

మృతి చెందిన రైతులు గోపాల్‌రెడ్డి, మనోహర్

విద్యుత్ షాక్‌తో

ఇద్దరు రైతులు మృతి

అనంతపురం జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో బుధవారం ఒకే రోజు ఇద్దరు రైతులు విద్యుత్ షాక్‌తో మృతి చెందారు. పొలం వద్ద పంటకు నీరు పెట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌తో మరణించారు. యల్లనూరు మండలం గడ్డవారిపల్లి గ్రామంలో రైతు గోపాల్ రెడ్డి(56), కళ్యాణదుర్గం మండలం ఓబులాపురం గ్రామంలో రైతు మనోహర్ విద్యుత్ షాక్‌తో పొలంలోనే మరణించారు.

వార్త మెయిన్‌లో..

ప్రశాంతంగా ఏపీ ఈసెట్

◆ 96.30 శాతం హాజరు ◆ 10న ప్రాథమిక కీ

ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి, అనంతపురం జెఎన్‌టియు సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఏపీ ఈసెట్-2024 పరీక్ష బుధవారం నాడు ప్రశాంతంగా ముగిసింది. పరీక్షలకు 37,767 మంది దరఖాస్తు చేసుకోగా 36,369 మంది హాజరు అయ్యారు. 1398 మంది గైర్హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 93, హైదరాబాద్‌లో 2 కేంద్రాల్లో పరీక్షలు జరిగాయి.

వార్త మెయిన్‌లో..

ఎస్ఆర్ఐటి కళాశాలలో ఏపీ ఈసెట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెఎన్‌టియు విసి జివిఆర్.శ్రీనివాసరావు

సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

ఎన్నికల పరిశీలకులు అన్బు కుమార్

శిక్షణ తరగతుల్లో పాల్గొని మాట్లాడుతున్న పరిశీలకుడు అన్బుకుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎన్నికల్లో సూక్ష్మ (మైక్రో) పరిశీలకుల పాత్ర కీలకం అని సత్యసాయి జిల్లా ఎన్నికల పరిశీలకులు అన్బు కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సాయి ఆరామం అతిథి గహంలో జిల్లాలోని సూక్ష్మ పరిశీలకులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అరుణ్ బాబు, డిఆర్ఒ కొండయ్య, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, కదిరి డిఎల్‌డిఒ సూర్యనారాయణ, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ మైముద్దీన్, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛగా పారదర్శకంగా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకులు బాధ్యతగా

మిగతా 3లో

మరింత అప్రమత్తత అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు, కలెక్టర్

◆ సమాచారాన్ని చేరవేయడంలో ఆలస్యం చేయొద్దు

◆ ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో విధుల్లో ఉన్న సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సాధారణ ఎన్నికల ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగమ్ ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సాధారణ ఎన్నికలు - 2024 పై వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారులు, ఎంసిఎంసి నోడల్ అధికారులతో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నీనా నిగమ్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ పక్కాగా చేపట్టాలన్నారు. ఎన్నికల పోలింగ్‌కు నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయం ఉండాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమాచారాన్ని చేరవేతలో ఎలాంటి ఆలస్యం ఉండరాదన్నారు. అభ్యర్థుల ఎన్నికల వ్యయాలపై నిఘా

మిగతా 3లో



ఎస్‌బిఐ ఎజిఎంకు విన్నవిస్తున్న సిఐటియు నాయకులు

మున్సిపల్ కార్పొరేషన్ కార్మికులకు రుణాలివ్వాలి

ఎస్‌బిఐ ఎజిఎంకు సిఐటియు వినతి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేసే పారిశుధ్య, ఇంజినీరింగ్ సెక్షన్ కార్మికులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం(సిఐటియు) ఆధ్వర్యంలో కోరారు. ఈ మేరకు బుధవారం సిఐటియు నాయకులు ఎస్‌బిఐ ఎజిఎం చల్లా కోటిరెడ్డి, మేనేజర్ స్వరూప్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. సిఐటియు నేతలు రాజమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 15 ఏళ్లుగా ఎస్‌బిఐలో వేతనాలు తీసుకుంటున్నారు. చాలా మంది కార్మికులకు ఇల్లు, ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇంట్లో ఉంటూ అద్దె కట్టుకోలేక అనేక ఇబ్బందులకు గువుతున్నారని, అలాంటి వారికి రుణాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. ఈ విషయంపై సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఏడాది గా పోరాటం చేస్తున్నారన్నారు. స్పందించిన ఎస్‌బిఐ ఎజిఎం, మేనేజర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు తమ వంతుగా సాయం చేస్తామని తెలిపారు. బ్యాంకు రుణాలకు సంబంధించిన జీవో కాపీలు ఇస్తామని, వీటితో పాటు నగరపాలక సంస్థకు సంబంధించి కమిషనర్‌తో అప్రూవల్ తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే కర్నూలు మున్సిపాలిటీలో కార్మికులకు బ్యాంకు రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ సెక్షన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, రాయుడు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఓబుళపతి, సాకే తిరుమలేష్, ట్రెజరర్ పోతలయ్య, చిరంజీవిరెడ్డి పాల్గొన్నారు.

జిందాల్ లారీల వేగానికి హద్దే లేదా.?

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న లారీ.. తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-బొమ్మనహాల్

జిందాల్ ఫ్యాక్టరీ లారీల వేగానికి హద్దే లేదా అని మండల ప్రజలు మండిపడుతున్నారు. అందుకు ఆ ఫ్యాక్టరీ లారీలు ఈ వారంలోనే మూడు సార్లు విద్యుత్ స్తంభాలను ఢీకొనడమే కారణం. వివరాలు.. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద బుధవారం జిందాల్ ఫ్యాక్టరీ లారీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. అయితే ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. దీనిపై స్థానికులు మాట్లాడుతూ రాత్రివేళ జిందాల్ ఫ్యాక్టరీ వాహనాలు అతివేగంతో రాకపోకలు సాగిస్తుంటాయని, ఇప్పటికే ఇలాంటి సంఘటనలు పలుమార్లు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. మితిమీరిన వేగంతో విద్యుత్ స్తంభాలకు తగిలించడం, గుట్టుచప్పుడు కాకుండా వెళ్లిపోవడం తరచూ జరుగుతోందన్నారు. విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో ప్రమాదం జరిగి ఉంటే పెను ప్రమాదం జరిగేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ లారీలతో విద్యుత్ శాఖకు కూడా భారీ నష్టం జరుగుతోందన్నారు. గత ఆదివారం రాత్రి శ్రీనివాస్ క్యాంపులో, సోమవారం రాత్రి శ్రీరంగాపూర్ క్యాంప్‌లో విద్యుత్ స్తంభాలను జిందాల్ లారీలు ఢీకొన్నాయని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఇకనైనా జిందాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం రాత్రి వేళ వారి లారీలు పరిమిత వేగంతో రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని, లేనిచో లారీలు గ్రామంలోకి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నారు.

రూ.20 లక్షల నగదు, బైక్ స్వాధీనం

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

పట్టుపడ్డ నగదును చూపుతున్న ఆర్ఓ రాణి సుస్మిత

ఎన్నికల నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును, ఓ ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు రిటర్నింగ్ అధికారిణి(ఆర్ఓ) రాణి సుస్మిత తెలిపారు. వివరాలు.. బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి చెక్‌పోస్ట్ వద్ద బుధవారం ఎస్ఐ పరశురాం ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో ఎపి 39 డిఎక్స్ 6698 నెంబర్ గల ద్విచక్ర వాహనంలో రూ. 19,72,500 నగదు తరలిస్తుండగా పట్టుకున్నారు. అలాగే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. బైక్, నగదును సీజ్ చేసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.వినోద్ కుమార్‌కు నివేదిక పంపమని ఆర్ఓ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ఎస్ఎస్‌టి అధికారులను ఆర్ఓ ప్రశంసించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు విశేష స్పందన

గుంతకల్లు : పట్టణంలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాల, ఆర్‌డిఓ కార్యాలయం లో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు గతంలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పోలీసులు, ఇతర ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ నెల 3 నుంచి 8వ తేదీ బుధవారం వరకూ పోస్టల్ బ్యాలెట్ కోసం నియోజకవర్గ వ్యాప్తంగా 2,936 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 2,319 మంది ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే వికలాంగులు, 80 ఏళ్ల పైబడిన వృద్ధులు మొత్తం 276 మంది ఉండగా 245 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

నల్లచెరువు : మండల పరిధిలోని రాజమౌలపల్లి తండాలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.

Format C-1

Declaration about criminal cases

{As per the Judgment date 25th September 2018 of Hon'ble Supreme court in WP (Civil) No: 536 of 2011 (Public Interest Foundation and others Vs. Union of India and another}

Name and address of the Candidate : **C. JAFFAR, S/o C. ALLABAKASH, AGED 65 YEARS, D.No. 19-5-665, SRI KRISHNADEVARAYA NAGAR, ANANTAPUR DIST.**

Name of Political Party : **COMMUNIST PARTY OF INDIA (CPI)**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTION 2024**

Name of Constituency : **153-ANANTAPUR URBAN ASSEMBLY CONSTITUENCY**

I C.JAFAR candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecede.:

(A) Pending Criminal Cases

SL. No.	Name of the Court	Case No. and Dated	Status of Case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
1	Prl. Junior Civil Judge cum Judicial Magistrate of First Class, Anantapur	C.C.No. 418/2023	Sec.188, 341 r/w 34 IPC Pending	Disobedience to order duly promulgate by a public servant. This case further action dropped
2	Prl. Junior Civil Judge cum Judicial Magistrate of First Class, Anantapur	C.C.No. 1352/2017	Sec.147, 148, 341, 427 and PDPP Act	Compromised in Lok Adalath on 11.12.2017.
3	Anantapur I Town P.S. Andhra Pradesh	Cr No. 581/2021	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
4	Anantapur I Town P.S. Andhra Pradesh	CrNo. 75/2022	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
5	Anantapur I Town P.S. Andhra Pradesh	Cr.No. 297/2022	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
6	Anantapur I Town P.S. Andhra Pradesh	Cr.No. 356/2022	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
7	Anantapur I Town P.S. Andhra Pradesh	Cr.No. 448/2022	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
8	Anantapur I Town P.S.Andhra Pradesh	Cr.No. 123/2023	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
9	Anantapur II Town P.S. Andhra Pradesh	Cr.No. 355/2020	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
10	Anantapur II Town P.S.Andhra Pradesh	Cr.No. 20/2021	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
11	Anantapur II Town P.S.Andhra Pradesh	Cr.No. 96/2022	Sec.151 Cr.P.C	Arrest to prevent the commission of offence
12	Addl. Junior Civil Judge cum I addl. Judicial Magistrate of First Class, Anantapur	C.C.No. 918/2023 of	Sec.188, 341 r/w 34 IPC	Disobedience to order duly promulgate by a public servant
13	Addl. Junior Civil Judge cum I addl. Judicial Magistrate of First Class, Anantapur	C.C.No. 1077/2023	Sec.188, 295 (A), 341 r/w 34 IPC	Disobedience to order duly promulgate by a public servant.

తరువాయి...3లో

ముస్లిముల రిజర్వేషన్లకు ఎలాంటి నష్టం లేదు

ఐదేళ్ల పాలనలో బిజెపితో అంటకాగింది జగనే - మాజీ ఎమ్మెల్సీ మహ్మద్ ఇక్బాల్

విలేకరులతో మాట్లాడుతున్న మహ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముస్లిం మైనార్టీలంతా టీడీపీకి అండగా ఉన్నారన్న అక్కసుతో వైసీపీ కావాలనే దుష్ప్రచారాలు చేస్తోందని, ముస్లిముల నాలుగు శాతం రిజర్వేషన్లకు ఎలాంటి నష్టం వాటిల్లిదని మాజీ ఎమ్మెల్యే మహ్మద్ ఇక్బాల్ తెలియజేశారు. అనంతపురం నగరంలోని టీడీపీ అర్బన్ కార్యాలయంలో బుధవారం ఆయన మైనార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఐదేళ్ల పాటు బీజేపీతో అంటకాగి, ఇప్పుడు టీడీపీపై విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ఉన్న 32 కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీ ఏం చెప్పినా వంతపాడారన్నారు. పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)తో పాటు బీజేపీ మైనార్టీలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన అనేక చట్టాలకు మద్దతు తెలిపిన వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగన్‌ను ముస్లిములు ఎవరూ విశ్వసించవద్దన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం, అభివద్ధికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వం ఎంతో అవసరమన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లకు ఎలాంటి ఢోకా ఉండదని.. ఈ రిజర్వేషన్లు మరింత పటిష్టంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. రిజర్వేషన్లు తీసేస్తారంటూ కొంతమంది వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ముస్లిములు నమ్మొద్దన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే ముస్లిం రిజర్వేషన్లకు న్యాయస్థానాల్లో ఉన్న అడ్డంకులను తొలగిస్తామని హామీ ఇచ్చారు. దుల్హన్ పథకం, విదేశీ విద్య వంటి పథకాలకు మించిన పథకాలు వర్తింపజేస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్, మాజీ జెడ్పీ ఛైర్మన్ చమన్ సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, కార్పొరేటర్ జనబలం బాబా, ఐఎంఎం బాషా పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడొద్దు

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

ఎన్నికల వేళ గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంతంగా మెలగాలని పోలీసు అధికారులు సూచించారు. అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక గ్రామాల్లో పోలీసులు పల్లెనిద్ర చేస్తున్నారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొని గ్రామస్తులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. సమస్యలుంటే పోలీసుల దష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని... ఆ ప్రభావం కుటుంబ సభ్యులపై ప్రభావం చూపుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం నిర్భయంగా ఓటు వేయాలని తెలియజేశారు.

అల్లర్లకు దిగితే కఠిన చర్యలు

ఎన్నికల సందర్భంగా అల్లర్లకు దిగితే కఠిన చర్యలు తప్పవని త్రీ టౌన్ సిఐ ధరణీ కిషోర్ హెచ్చరించారు. బుధవారం స్థానిక కొత్తూరు బాలుర జూనియర్ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. గత రెండు రోజులుగా ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఇదే సమయంలో ఉద్యోగులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, బహిరంగంగా నగదు పంపిణీ జరుగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో గొడవలు జరుగుతాయనే ఉద్దేశంతో త్రీ టౌన్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎపికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఇనాయతుల్లా

ప్రజాశక్తి-హిందూపురం

విభజన హామీలు అమలు, ఎపికి ప్రత్యేకహోదా, స్టీల్‌ప్లాంట్ వంటి ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ ఇండియా వేదిక విజయంతోనే సాధ్యమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఇనాయతుల్లా అన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలో వామ పక్ష నాయకులతో కలిసి రోడ్ షో, ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇనాయతుల్లా మాట్లాడుతూ హిందూపురం ప్రాంతాన్ని బాలకృష్ణ కనీస అభివృద్ధి చేయలేదని విమర్శించారు. అదే విధంగా వైసిపి వారు సైతం ఈ ప్రాంతాన్ని ఏ మాత్రం పట్టించు కోలేదన్నారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులతో పాటు వామ పక్ష నాయకులు పాల్గొన్నారు.

ఐదు వార్డుల్లో కేతిరెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

పట్టణంలోని 33,34,35,36,37,38,39,40 వార్డుల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గజమాలలతో కేతిరెడ్డిని సన్మానించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షంషాద్ బేగం, చేనేత నాయకులు కాచర్ల అంజి, గడ్డం శ్రీనివాసులు,దాసరి లక్ష్మీనారాయణ బొమ్మ హరి, బండారు ఆదినారాయణ, తరని కంటి రమేష్, రామలింగ గౌడ్, జింక కంబగిరి, కడప ఈశ్వర్ రంగా, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, పెనుజూరి నాగరాజు, జెసిబి రమణ, చింత ఎల్లయ్య,కడప రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గజమాలతో సత్కరిస్తున్న
మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చందమూరినారాయణరెడ్డి

ప్రజల కోసం పనిచేసే నాయకుడు కందికుంట

ప్రచారం చేస్తున్న కందికుంట యశోదమ్మ

కదిరి టౌన్ : ప్రజల కోసం పనిచేసే నాయకుడు కందికుంట వెంకటప్రసాద్‌ను ఎన్నికల్లో గెలిపించాలని కందికుంట యశోదా దేవి ప్రజలను కోరారు. కందికుంటకు మద్దతుగా ఆయన సతీమణి యశోదాదేవి బుధవారం కదిరి పట్టణం లోని 6,8 వార్డు లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు మైనార్టీలు చేరిక : కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పలువురు మైనార్టీలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. 22వ వార్డు వైసిపి నాయకులు షేక్ ఇర్ఫాన్ అలీ ఆధ్వర్యంలో వారు టిడిపిలో చేరారు.

మొదటి పేజీ తరువాయి

అభివృద్ధికి దూరం..కళ్యాణదుర్గం..!

లేకుండాపోయింది. అంబేద్కర్ భవనం నిర్మాణం చేపడతామని, బిసి బాలికల వసతి గృహం మంజూరు చేస్తామని చేసిన ప్రకటనలేవీ అమలుకు నోచుకోలేదు. కళ్యాణదుర్గం నుంచి 2019లో గెలిచిన ఉషశ్రీచరణ్ జగన్మోహన్‌రెడ్డి క్యాబినెట్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. అయినప్పటికీ అంగన్‌వాడీ పక్కా భవనాల నిర్మాణాలను పూర్తి చేయించేకపోయారు. ఇలా ఈ నియోజకవర్గం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

ముఖ్యమంత్రి నేడు పర్యటన

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం ఒంటి గంటకు కర్నూలు నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో కళ్యాణదుర్గంకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.20 గంటల సమయానికి బహిరంగ సభ ప్రదేశానికి చేరుకుంటారు. 1.30 నుంచి 2.15 గంటల్లోపు బహిరంగ సభ పూర్తి చేసుకుని మధ్యాహ్నం 2.30 గంటలకు కళ్యాణదుర్గం నుంచి బయలుదేరి రాజంపేటకు వెళ్తారు.

సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

పనిచేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ రహస్యంగా ప్రశాంతంగా జరగాలన్నారు. ఓటరు మినహా ఇతరులను అనుమతించరాదన్నారు. ఎక్కడైనా హింసాత్మక ఘటనలు జరిగితే సంబంధిత రిటర్నింగ్ అధికారులు, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే తమకు నేరుగా సంప్రదించవచ్చన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర నిఘా ఉంటుందని, పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ క్యాస్టింగ్ వీడియో చిత్రీకరణ ఉంటుందన్నారు. మే 12న పోలింగ్ సామగ్రి పంపిణీ ఉంటుందని కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ ఉంటుందని ఆయన వెల్లడించారు. అనంతరం కలెక్టర్ అరుణ్ బాబు మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో ఎలాంటి సందేహాలు ఉన్న నివత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్ రోజున ఓటింగ్ ప్రక్రియకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ఓటింగ్ ప్రారంభానికి 90 నిమిషాల ముందే మైక్రో పరిశీలకులు పోలింగ్ స్టేషన్ లో ఉండాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లు విధివిధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఈవీఎం, వివి ప్యాట్స్ పై డెమో ద్వారా అవగాహన కల్పించారు

మరింత అప్రమత్తత అవసరం

ఉండాలన్నారు. అభ్యర్థులు ఎక్కడైనా మద్యం, డబ్బు, ఇతర వస్తువులు పంపిణీ చేస్తుంటే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలు ఈ నాలుగు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యూపిఐ ద్వారా చిన్నచిన్న స్థాయిలో నగదు బదిలీ జరిగే అవకాశం ఉంటుందని, అలాంటి వాటిపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలూ తీసుకుంటున్నామని తెలియజేశారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ మద్యం, డబ్బు రవాణాపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అనంతరం ప్రత్యేక వ్యయ పరిశీలకులు కలెక్టరేట్లోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను తనిఖీ చేశారు. వెబ్ క్యాస్టింగ్, క్వాలిటీ చెకింగ్, పోల్ డే ఏర్పాట్లు, ఎఫ్ఎస్టి ట్రాకింగ్ యూనిట్, తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైభోమ్ నిధియా, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండేతో పాటు అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.

14	Special JFCM Mobile for trial of cases under PCR Act cum II Addl. Junior Civil Judge, Anantapur.	C.C.No. 417/2019	Sec.341, 447, 427 r/w 34 IPC	Wrongfully restrain of a person, etc
15	Anantapur III Town P.S. Andhra Pradesh	Cr.NO. 467/2021	Sec.151 Cr.P.C.	Arrest to prevent the commission of offence
16	Atmakur P.S. Anantapur District Andhra Pradesh	Cr.No. 63/2015	Sec.151 Cr.P.C.	Arrest to prevent the commission of offenc

(B) Details about cases of conviction for criminal offences:

Sl. No	Name of Court & Date (s) of Order (s)	Description of office (s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Spi. JFCM, Anantapur	C.C.No.293/2016 Sec.188 IPC Staged Dharna in front of I.T. Office in violation of sec.30 city police act	Imposed fine of Rs.100/-

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- C.JAFFAR
153-ANANTAPUR URBAN ASSEMBLY CONSTITUENCY

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
గురువారం 9 మే, 2024

వైసిపి నాయకులకు చుక్కెదురు

నాయకులను ప్రశ్నిస్తున్న బ్రాహ్మణపల్లి తండా యువకులు

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి తండాలో వైసిపి కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారాన్ని గ్రామంలోని యువకులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమ గ్రామాన్ని ఏమి అభివృద్ధి చేశారని ఎన్నికల ప్రచారానికి వచ్చారని యువకులు నాయకులను నిలదీశారు. ఐదేళ్ల క్రితం ఒక్కసారి గడపగడపకు అంటూ స్థానిక శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఆయనతో పాటు మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లు ఒక్కసారి వచ్చారన్నారు. ఆ తర్వాత ఇంతవరకు తమ గ్రామంలోకి వచ్చి సమస్యలను అడిగిన పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వైసిపి నాయకులకు చేదు అనుభవం ఎదురైంది. అవార్డు కౌన్సిలర్ భాస్కర్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి వారితో వాగ్వాదానికి దిగారు. ప్రచారం చేసుకునే హక్కు ఏ పార్టీకైనా ఉందని అన్నారు. ఆగ్రహించిన గ్రామస్తులు యువకులు ఎమ్మెల్యే గెలిచినప్పటినుంచి తమ గ్రామాన్నిఒక్కసారి కూడా సందర్శించలేదని ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని అన్నారు. దీంతో నాయకులు 'మీ ఓట్లు మాకు అవసరం లేద'ని అక్కడ నుంచి వెనుతిరిగి వెళ్ళిపోయారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ధర్మవరంలో ఎన్నికల ప్రచారంలో ఇండియా వేదిక నాయకులు

పుట్టపర్తిలో కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

కాంగ్రెస్ పార్టీ దేశ భవిష్యత్తుకు పునాది రాయి వంటిదని, కాంగ్రెస్ గెలుపుతోనే శాశ్వత అభివృద్ధి సాధ్యమవుతుందని ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థ నారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ రోడ్, సిద్దయ్యగుట్ట, దుర్గా నగర్, రేగాటిపల్లి రోడ్, సత్యసాయి నగర్, జోగోనికుంట, పోతుకుంట కాలనీ, గిర్రాజు కాలనీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ఎస్‌హెచ్ బాషా, మారుతి, నాగార్జున, సిపిఐ నాయకులు మధు, జేవి రమణ, వెంకటస్వామి, రవికుమార్ వెంకటనారాయణ, శ్రీనివాసులు, పోలా లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు తాహీర్, షమీవుల్లా, నారాయణస్వామి, అబ్దుల్ మునఫ్, జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌస్ బాషా, జౌళి బాబు, వాసుదేవ రెడ్డి, సురేంద్ర రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష భగత్, హరి తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం పుట్టపర్తి రూరల్ బీడుపల్లి, ఎనమలపల్లి గ్రామాలలో మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, బుక్కపట్నం, నల్లమాడ కన్వీనర్లు పుట్ల గంగాధర్, పాముదుర్తి రవికుమార్, గౌస్ బాషా, సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ, మోహన, వాసుదేవ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రఘువీరా సమక్షంలో కాంగ్రెస్‌లో పలువురు చేరిక

ప్రజాశక్తి - మడకశిర

మండల పరిధిలోని మరువపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బొజ్జప్ప, గురు సిద్ధప్ప మూర్తి, నాగేంద్ర, నాయక్ తదితరులు మాజీ ఎంపీటీసీ మైలవరం ఆధ్వర్యంలో రఘువీరారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా రోళ్ళ మండల కన్వీనర్ గౌడప్ప ఆధ్వర్యంలో అగ్రహారం గ్రామానికి చెందిన టిడిపి ఎంపీటీసీ అభ్యర్థి దొడ్డలింగప్ప తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అమరాపురం కన్వీనర్ గురుమూర్తి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హేమవతి పంచాయతీ పరిధిలోని వైసిపి, టీడీపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో రఘువీరారెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి టీడీపీలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని భావించి ఆ పార్టీలో చేరుతునట్లు వారు తెలిపారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మండల పరిధిలోని మైలసముద్రం గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల : గోరంట్ల సర్పంచ్ సరోజ భర్త నాగే నాయక్, నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు పెనుగొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీని, హిందూపురం పార్లమెంటు వైసిపి అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు

పరిగి :తనను హిందూపురం పార్లమెంటు అభ్యర్థిగా గెలిపిస్తే వాల్మీకులకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి కృషి చేస్తానని వైసిపి హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంత వాల్మీకులకు భరోసా ఇచ్చారు. బుధవారం పరిగి మండల కేంద్రంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోదరి జోష్నతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీదేవి శివశంకర్, వార్డ్ మెంబర్ నాగరాజు, బద్రీనాథ్, డీలర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : పుట్టపర్తి నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి బుధవారం ఓడిసి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కదిరి హిందూపురం ప్రధాన రహదారిపై నిర్వహించి ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జగన్ ముఖ్యమంత్రి గా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజు నాయుడు, కోళ్ల కృష్ణారెడ్డి, తుమ్మల షామీర్‌బాషా, జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి. ఎంపిపి పర్విన్ భాను, లక్ష్మి రెడ్డి, మార్కెట్ చైర్మన్ శ్రీనివాసులు, చిట్వేలు బాబా ఫక్రుద్దీన్, గోవిందు, జగన్ మోహన్ చౌదరి, రంగారెడ్డి, తుమ్మల బాబా, జోలి బాబా, హిదాయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : మండల పరిధిలోని కురమామిడి గాజులవారిపల్లి చామలగుంది సోమయాజులపల్లి తదితర గ్రామాలలో వైసిపి నాయకులు ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ఈసందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రవీందర్ రెడ్డి, పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ ఫయాజ్ అలీ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రాష్ట్ర అభ్యున్నతి జరగాలంటే వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని వైసిపి జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ అన్నారు. బుధవారం పట్టణంలో పలు ప్రాంతాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపికతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పాండురంగ నగర్ లో ఉన్నా కనకదాసు కళ్యాణ మంటపంలో కురుబల ఆత్మీయ సమావేశంలో ఎంపీ అభ్యర్థి శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, వైస్ చైర్మేన్ బలరామిరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రాష్ట్ర బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, సుభాష్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు:హిందూపురం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు మద్దతుగా ఆపార్టీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాజారెడ్డి, సీనియర్ నాయకులు అన్సర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న దుద్దుకుంట

ఎన్నికల ప్రచారంలో నవీన్‌నిశ్చల్, దీపిక

టీడీపీ ఎన్నికల ప్రచారం

ఎన్నికల ప్రచారంలో పల్లె కృష్ణకిషోర్‌రెడ్డి

తనకల్లు రోడ్‌షోలో కందికుంట

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని టిడిపి యువ నాయకుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఆయన కొత్త చెరువు లో బసవన్న కట్ట వీధి ,ముస్లిం కాలనీ, గాంధీ నగర్ కాలనీలో, బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్లు రామకృష్ణ , టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచి మాణిక్యం బాబా, టిడిపి నాయకులు కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, ఆది, రఘుపతి, వంశీ కిషోర్, కిషోర్ , వైవి మురళి, ఆలకుంట శ్రీనివాసులు, గాజుల చంద్ర, బోయరాజు, సైకిల్ షాప్ బాబా, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట : మండల పరిధిలోని తూర్పు నడింపల్లి , జౌకల వెలిచలమల గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట్ ప్రసాద్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కందికుంట మాట్లాడుతూ ఈసారి ఓటర్లు వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పనున్నారన్నారు. టిడిపి రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల వల్ల అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

గోరంట్ల : మండలంలోని బూదిలి గ్రామంలో టిడిపి నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు ఎన్నికల్లో సైకిల్ గుర్తుకే ఓటు వేసి పెనుగొండ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి సవితమ్మ, హిందూపురం పార్లమెంటు టిడిపి అభ్యర్థి పార్థసారథిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, ప్రభు, శంకర్, నటరాజ్, బ్రహ్మాచారి, ఈడిగ రవికుమార్, శేషాద్రి, ప్రహల్లాద కుమార్ తదితరులు పాల్గొన్నారు

గాండ్లపెంట : మండల పరిధిలోని గాండ్లపెంట, కొట్లపల్లి, పోతవాళ్లపల్లి, నాయనవారి పల్లి, జీనులకుంట, మల్ల బీద పల్లి, సోమయాజులపల్లి తదితర గ్రామాలలో టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు కాకర్ల రవీందర్ రెడ్డి, డి ఆనంద్, పి రామాంజులు రెడ్డి, నరసింహులు, అక్రంబాషా, బోర్ రవి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : నందమూరి బాలక్రిష్ణతోనే హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుదని తెలుగుదేశం సీనియర్ నాయకులు లక్ష్మినారాయణ యాదవ్, రంగారెడ్డి, నాగరాజు యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఆయా పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బేకరీ గంగాధర్, శ్రీదేవి, రామప్ప, తెలుగు యువత నాయకులు బోయనాగేంద్ర, నరేంద్ర, మల్లికార్జున, అశోక్, హరిప్రసాద్, విజయ్, శ్రీనివాసులు, కేశవ తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : కదిరి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం భారీ రోడ్‌షో నిర్వహించారు. మండల పరిధిలోని కోటూరు నుండి రోడ్ షో ప్రారంభమైంది. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మిరాశి వేమ నారాయణ, బీసీ నాయకులు సోంపాల్యం నాగభూషణ, ఆధ్వర్యంలో కందికుంటను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి, శంకర్ నాయుడు, రాజారెడ్డి, కావడి ప్రవీణ్ కుమార్, బాగేపల్లి చలపతి, కుంచె నాగేంద్రప్రసాద్, రవీంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కాంతమ్మ, ఉత్తన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : మండలాన్ని తామే అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని ఈ నేపథ్యంలో తమకే ఓటు అడిగే హక్కు ఉందని టిడిపి హిందూపురం పార్లమెంటు అభ్యర్థి బికె. పార్థసారథి అన్నారు. బుధవారం రొద్దం మండలం రెడ్డిపల్లి, గోనిమేకలపల్లి, పెద్దగువ్వలపల్లిలో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం పెనుగొండ పావగడ ప్రధాన రహదారిలో చావిడి వద్ద తెలుగుదేశం పార్టీ పెనుగొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, ఎంపీ అభ్యర్థి బికె పార్థసారథి, సత్యసాయి జిల్లా మహిళా అధ్యక్షులు సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ టిడిపితోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, నరసింహులు, నరహరి, చిన్నప్పయ్య, మాధవ నాయుడు, జీవీపీ నాయుడు, టైలర్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి సమస్యలు పరిష్కారమయ్యేనా..?

ప్రజాశక్తి - తాడిపత్రి రూరల్

సంచలనాల కేంద్రంగా ఉన్న తాడిపత్రి నియోజకవర్గంలో గెలిచే ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరూ..? ఎప్పటినుంచో ఉన్న సమస్యలను పరిష్కరించేది ఎవరు అని తాడిపత్రి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రధాన పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా మేనిఫెస్టోలను రిలీజ్ చేయడం జరిగిందని అయితే నియోజకవర్గంలో తాము ఏమి చేస్తామో ఇరుపార్టీల అభ్యర్థులు ఇంకా ప్రకటించలేదు. గెలిచిన నాయకుడు తాడిపత్రిలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తారా లేక ఎప్పటిలానే నిర్వీర్యం చేస్తారా అని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఎన్నికైన ఎమ్మెల్యే తాడిపత్రిలో నెలకొన్న సమ్యలపై దృష్టి కేంద్రీకరించి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. నియోజకవర్గంలో ప్రధానంగా పలు సమస్యలు నెలకొన్నాయి. నియోజకవర్గంలో పూర్తయిన చాగల్లు, పెండేకల్లు డ్యాముల ఆయకట్టుకు కాలువలకు ఆరుతడి పంటలకు నీరు వదలాలి. ఇసుకపై ప్రభుత్వాలు చేసే వాగ్దానాలు కాకుండా పెన్నా నది పరివాహక ప్రాంతాల

నుండి ఇసుక దొంగలమయం కాకుండా చూడాలి. తాడిపత్రి చుట్టూ పరిశ్రమలు ఉన్న స్థానికులకు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి కల్పించే హామీ ఇవ్వాలి. హార్టికల్చర్ కింద లక్ష ఎకరాల పండ్ల తోటలు ఉన్న మార్కెట్ సౌకర్యం లేక చితికి పోతున్న రైతులను ఆదుకోవాలి. బీడీ రంగంపై అనేకమంది ఆధారపడి జీవిస్తున్నారు వారి ఆరోగ్యం కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి. మున్సిపాలిటీలో నిర్వీర్యమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం చూపాలి. మూతపడిన గ్రానైట్, నల్లబండల పరిశ్రమలకు పూర్వవైభం తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు ఏవైనా ఏర్పాటుకు కృషి చేయాలిజ పట్టణ అభివృద్ధి, సుందరీకరణకు చర్యలు తీసుకోవాలి.

నియోజకవర్గ మేనిఫెస్టో ప్రకటించని అభ్యర్థులు

నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి

2024 ఎన్నికల్లో విజయవం సాధించిన అభ్యర్థి ప్రధానంగా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలి. ప్రజలను మభ్యపెట్టేందుకు ఒకరినొకరు తిట్టుకోవటం మానుకోవాలి. గతం గురించి వదిలేసి ప్రధాన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి. నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించే దిశగా స్థానిక పరిశ్రమలలో స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. మూతబడిన గ్రానైట్ నల్లబండల పరిశ్రమలను తెరిపించి పూర్వ వైభవం తెచ్చేలా చర్యలు చేపట్టాలి.

జగన్మోహన్ రెడ్డి
సిపిఎం మండల కార్యదర్శి,

రైతులు, రైతు కూలీలను ఆదుకోవాలి

బరిలో ఉన్న అభ్యర్థులు నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలి. దాదాపు లక్ష ఎకరాల్లో విస్తరించిన హార్టికల్చర్, పండ్లతోటల రైతులకు మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలి. చిన్న సన్నకారు రైతులకు ఎప్పటికప్పుడు విత్తన ఎరువులను అందుబాటులో ఉంచి రైతాంగాన్ని ఆదుకోవాలి. చెట్లు నరకడం, పంటలను దగ్ధం చేయడం, గడ్డివాములకు నిప్పు పెట్టడం లాంటి సమస్యలను లేకుండా చేసి అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా శిక్షలు అమలు చేయాలి.

రాజారామిరెడ్డి,
రైతు సంఘం మండల కార్యదర్శి, తాడిపత్రి

అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం..!

లౌకికవాద వామపక్ష అభ్యర్థులను గెలిపించుకుందాం
ఇండియా వేదిక సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

'ప్రజలు, కార్మికులు, కర్షకుల పక్షాన నిత్యం పోరాడుతున్నాం, కష్ట జీవుల బాగుకోసమే ప్రశ్నిస్తూ వచ్చాం. ఎన్నికల్లో ఒక అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటి చేసి చూపిస్తాం'. అంటూ ఇండియా వేదిక సిపిఐ అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి సి.జాఫర్ తెలిపారు. బుధవారం సిపిఐ, సిపిఎం సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద టిటిడి కళ్యాణమండపం నుంచి ప్రచారం ప్రారంభించారు. తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు, దుకాణుదారులతో బ్యాలెట్ నమూనా, మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ అసెంబ్లీ స్థానానికి కంకి కొడవలి గుర్తు, పార్లమెంట్ స్థానానికి హస్తం గుర్తుకు రెండు ఓట్లు వేసి గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్‌తో పాటు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్‌లు సిపిఎం, సిపిఐ నేతలు లైన్‌కొట్టాలు, హెచ్‌ఎల్‌సి కాలనీ, అరుణోదయ కాలనీ, గంగా నగర్, జానకిరామ్ నగర్, ఇందిరా నగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ మాట్లాడుతూ వామపక్ష పార్టీలుగా తాము నిత్యం ప్రజల పక్షానే పోరాటాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టలు తెలిసిన వ్యక్తి జాఫర్ అన్నారు. గెలిపించి అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజాగళంగా నిలుస్తాడని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లికార్జునకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వామపక్ష పార్టీల పోరాటాలతోనే ఇళ్ల స్థలాలు, ఇళ్లు, సాధించుకున్నామని, అలాంటి పార్టీ వ్యక్తులు చట్టసభల్లో ఉంటే పేదలకు మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.నాగేంద్రకుమార్, బాలరంగయ్య, వి.రామిరెడ్డి, వెంకటనారాయణ, వలీ, ప్రకాష్‌రెడ్డి, రాజీవ్ కాలనీ ఉప సర్పంచి మసూద్, ఏజీ.రాజమోహన్, సిపిఎం నాయకులు వెంకటేష్, జీవా, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా నాయకులు అల్లీపీరా, రమణయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటు అభ్యర్థిస్తున్న ఇండియా వేదిక నాయకులు

ప్రమాదంలో యువకుడు మృతి

చిలమత్తూరు : మండల పరిధిలోని 44 వ జాతీయ రహదారి కోడూరు తోపు వద్ద ద్విచక్ర వాహనాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందాడు. ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాల మేరకు పాలసముద్రానికి చెందిన నరేష్ తన ద్విచక్రవాహనంలో కొడికొండ చెక్‌పోస్టు వైపు వస్తుండగా కోడూరు తోపు వద్దకు రాగానే వెనుక వైపు నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ఘటనలో యువకుడు నరేష్(28) తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అటవీశాఖ అధికారిపై ఫిర్యాదు

హిందూపురం : హిందూపురం ప్రాంతంలో అటవీశాఖలో విధులు నిర్వహిస్తున్న అక్బర్ పై పర్యావరణ ప్రేమికుడు భాస్కర్ రెడ్డి ప్రభుత్వ ముఖ్యకార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ అటవీశాఖ శాఖ అధికారి అక్బర్ ఇక్కడ ఉన్నా సామిల్స్, ఇటుకల బట్టీల వారితో కలిసి హిందూపురం ప్రాంతంలో వేలాది వృక్షాలను నరికివేయించాడని ఆరోపించారు. ఈవిషయంపై అన్ని ఆధారాలతో పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ అతనిపై కనీస చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తాజాగా మంగళవారం రూరల్ మండలంలో వందకు పైగా చెట్లను నరికివేశారని దీని వెనుక అక్బర్ హస్తం ఉందని విమర్శించారు. ఈ విషయంపై అన్ని ఆధారాలతో ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేశామన్నారు.

కళ్యాణమండపం నిర్మాణానికి విరాళం

మడకశిర : నియోజకవర్గ పరిధిలోని రొళ్ల మండలం కాలువేపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణానికి దాతలు లక్ష రూపాయల విరాళం అందించారు. మాజీ మంత్రి హెచ్‌బి నరసేగౌడ్ కుమారులు లోకనాథ్ రెడ్డి, శివ ప్రసాద్ తమ వంతుగా లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి నరసయ్య గౌడ్ అల్లుడు రంగయ్య గౌడ్, సర్పంచి ఎంజారప్ప, ఎల్ఐసి నాగరాజు, రంగనాథ్, మల్లికార్జున, ఉపాధ్యక్షులు నాగరాజు, శ్రీరామరెడ్డి, నరసింహమూర్తి, శ్రీరంగరాయ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

మడకశిర : మడకశిర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్‌కు మద్దతుగా డిఎచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంఆర్ హనుమంతు ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వస్తే దేశం అథోగతి పాలవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఇండియా వేదికను ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రిష్టప్ప, రవికుమార్, వెంకటేష్, ఉగ్ర నరసింహప్ప, దత్తాత్రేయ, రత్నమ్మ, ఓబులమ్మ, పి హనుమంతరాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఆధ్వర్యంలో మదర్స్ డే

లేపాక్షి : మండల కేంద్రం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆర్‌డిటి ఆధ్వర్యంలో మదర్స్ డేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీటీ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో ఆరోగ్య వంతులైన మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి రీజనల్ డైరెక్టర్ ప్రమీల కుమారి, హేమలత, జయచంద్ర రెడ్డి, ఆర్‌డిటి సిబ్బంది, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నల్లచెరువు : మండల పరిధిలోని కమ్మవారి పల్లిలో నిర్మిస్తున్న గంగమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు విరాళం అందించారు. దాతలు దాదం శివారెడ్డి కుమారులు భయ్యారెడ్డి ఆలయ నిర్మాణానికి రూ. 35 వేలు అందజేశారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ధర్మవరం టౌన్ : పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని సంజయ్‌నగర్‌లోని బిఎస్ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సరళిని పరిశీలించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వరకు పోలీసుల పహారా మధ్య సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్‌కుమార్, ఉప ఎన్నికల తహశీల్దార్ షణ్ముఖ యాదవ్, ఎన్నికల అధికారులు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు

పోస్టల్ బ్యాలెట్ సెంటర్ వద్ద పోలీసుల అత్యుత్సాహం

తహశీల్దార్‌తో వాగ్వాదం చేస్తున్న సిఐ

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణ కేంద్రంలోని చిన్న పల్లి ఉన్నత పాఠశాలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అక్కడ బుధవారం ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఇందులో భాగంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు పోలింగ్ ఉద్యోగులతో దురుసుగా ప్రవర్తించారు. అనంతరం ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న తరుణంలో మండల మెజిస్ట్రేట్ వేణుగోపాల్ అక్కడికి చేరుకొని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఆగ్రహించిన సీఐ రాగిరి రామయ్య మండల మెజిస్ట్రేట్ పై తహశీల్దార్ అని కూడా చూడకుండా విరుచుకు పడడం తీవ్ర వివాదానికి దారి తీసింది. రిటర్నింగ్ అధికారి పోలింగ్ సిబ్బంది పట్ల మర్యాదగా వ్యవహరించాల్సిన సిఐ వారిపైనే దాడికి దిగడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగులు ఎక్కువ స్థాయిలో పాల్గొనడం సహించలేక పోలింగ్ సిబ్బందిని ఓటర్లను పోలీసులే భయభ్రాంతులకు గురి చేసే విధంగా పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. దీంతో ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పోస్టింగ్ ఇప్పించాడని స్వామి భక్తి చాటుకునే దిశలో సిఐ రాగిరి రామయ్య వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోలింగ్ ఎక్కువ అవుతున్న తరుణంలోనే సహనం కోల్పోయి ఈ విధంగా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. పోలింగ్ సిబ్బంది ఆదేశాల మేరకు వ్యవహరించాల్సిన సిఐ పిఐ పట్ల దురుసుగా వ్యవహరించాడని ఆరోపించారు. మొదటి నుంచి పోలీస్ అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తోందని సిఐతో పాటు మరో ఇద్దరు అధికారులు సైతం ఇలా వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. వైసిపి నాయకులను మాత్రమే పోలింగ్ బూత్ కేంద్రాలు లోకి అనుమతించి, టిడిపి వారిని అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో, పోలీస్ అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును బుధవారం వినియోగించుకున్నారు. అదేవిధంగా పుట్టపర్తి లోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రంలోను, జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లకు పోలింగ్ నిర్వహించారు. డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఆయా సెంటర్లను సందర్శించి అక్కడి బందోబస్తు చర్యలను సమీక్షించారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ప్రజాశక్తి-హిందూపురం

అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఇప్పటి వరకు 1918 పోస్టల్ బ్యాలెట్లు పోలయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా పోస్టల్ బ్యాలెట్ నిర్వహణను కొట్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించామన్నారు. బుధవారం 514 ఓట్లు పోల్ అయ్యాయని అన్నారు. గురువారం సైతం హిందూపురం నియోజక ఉద్యోగులకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఇప్పటి వరకు 95 శాతం ఓట్లు పోలయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాలకృష్ణ సతీమణి ఎన్నికల ప్రచారం

లేపాక్షి : మండల పరిధిలోని కంచిసముద్రం పంచాయతీ, బయన్నపల్లి, బసవన్నపల్లి, మామిడిమాకులపల్లి గ్రామాలలో హిందూపురం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బాలకృష్ణ, పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథికి మద్దతుగా బాలకృష్ణ సతీమణి వసుంధర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, చంద్ర, రామాంజి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్‌కు 48 గంటల ముందు మద్యం బంద్

పుట్టపర్తి అర్బన్ : ఈనెల 13న లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఓటింగ్ రోజుకు 48 గంటల ముందే మద్యం విక్రయాలపై నిషేధం విధించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 11వ తేదీ సాయంత్రం నుంచి 13వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు.

ప్రజానాయకుడు లోచర్ల పెద్దారెడ్డి : పల్లె



విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

పేద బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితకాలం కృషి చేసిన వ్యక్తి లోచర్ల పెద్దారెడ్డి అని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రశాంతి గ్రామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో లోచర్ల పెద్దారెడ్డి కాలనీలో నిర్మించిన లోచర్ల పెద్దారెడ్డి విగ్రహ పున:ప్రతిష్ఠ కార్యక్రమంలో పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ పెద్దారెడ్డి కరుడు కట్టిన కమ్యూనిస్టుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే గాక రాయలసీమ వ్యాప్తంగా పేద ప్రజల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. విలువలతో కూడిన మానవతావాది అని తెలిపారు. చాలా ఏళ్లుగా ఆయన అజ్ఞాతవాసం కూడా చేశారన్నారు. అనంతరం లోచర్ల విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల క్రితం ఇదే కాలనీలో పెద్దారెడ్డి విగ్రహం ఆవిష్కరిస్తే కొందరు దుండగులు విగ్రహాన్ని మాయం చేశారని అన్నారు. దీని వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి నీచమైన పనికి పాల్పడడం దుర్మార్గమన్నారు. తమ తండ్రి అడుగుజాడల్లో నడుస్తున్న తాను ఎవరి బెదిరింపులకు ఒత్తిడిలకు లొంగనని, తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రెస్కో చైర్మన్ లాయర్ రాజశేఖర్, బుగ్గపల్లి రామ్మోహన్, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, పాముదుర్తి సర్పంచి కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ బీసీ గంగన్న, లోచర్ల పెద్దన్న, బాబు, సత్తి, ఆది తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచన, నాణ్యమైన విద్య,వైద్యం కావాలి : జెవివి

పీపుల్స్ మేనిఫెస్టోను విడుదల చేస్తున్న జేవీవీ నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

శాస్త్రీయ దృక్పథం, నాణ్యమైన విద్య, వైద్యం కావాలని జనవిజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. స్థానిక సీతారామయ్య జూనియర్ కళాశాలలో జేవీవీనాయకులు పీపుల్స్ మేనిఫెస్టోను విడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం, భావితరాల ఉజ్వలభవిష్యత్తుకోసం, ప్రజలపక్షాన జేవీవీ పీపుల్స్ మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను సాధారణ ఎన్నికలలో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ వ్యవహారాలను మతం నుంచి వేరుచేయాలని, సైన్సును శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించే విధంగా రాబోయే ప్రభుత్వాలు ఉండాలని అన్నారు. అనంతరం జేవీవీ జిల్లా ప్రధానకార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలు ఉపసంహరించుకోవాలని, రాజ్యాంగ పరిరక్షణ, ఎన్నికల కమిషన్, సీబీఐ, ఈడీలాంటి సంస్థలను నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా పనిచేసేలా బలమైన చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సీతారామయ్య, జేవీవీనాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నరేంద్రబాబు, లోకేశ్, పర్వతయ్య, సురేశ్, ఖలందర్, ప్రసాద్, నరేంద్ర, గంగాధర్, నారపరెడ్డి పాల్గొన్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తా : టిడిపి అభ్యర్థి

న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతున్న రాజు

ప్రజాశక్తి - మడకశిర

పట్టణంలోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది గోవిందరాజు అధ్యక్షతన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెస్ రాజు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ న్యాయవాదులు తమకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, న్యాయవాదులు గుండుమల రాధాకృష్ణ, త్రిలోక్, రాజన్న, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ ద్వారా నిధులు తీసుకు రావడానికి కృషి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొరావడానికి తన వంతుగా కృషి చేస్తానని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు తెలిపారు. బుధవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాల మహానాడు ఆత్మీయ సమావేశానికి పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

కుంచిటిగా వక్కలిగ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులకు కృషి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధుల విడుదలకు కృషి చేస్తానని ఎమ్మెస్ రాజు తెలిపారు. బుధవారం పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో నిర్వహించిన కుంచిటిగ వక్కలిగా సోదర సోదరీమణుల ఆత్మీయ సమావేశం ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పే స్వామి, కుంచిటి వక్కలిగా రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప హాజరయ్యారు.

గెలిపిస్తే ప్రతి ఇంటికీ రూ. లక్ష లబ్ధి

10న జరిగే బహిరంగ సభలో వివరాలు వెల్లడిస్తా

స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి

ప్రజాశక్తి-హిందూపురం

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో హిందూపురం నియోజక వర్గ ప్రజలు తనను గెలిపిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధం లేకుండా ప్రతి ఇంటికి రూ.1లక్ష లబ్ధి చేకూరుస్తానని స్వతంత్ర అభ్యర్థి పరిపూర్ణానంద స్వామి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూపురం ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. తాను గెలుపొందిన తక్షణమే ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు లబ్ధి చేకూర్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేశానన్నారు. 10వ తేదిన పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో జరిగే బహిరంగ సమావేశంలో ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తానన్నారు. తాను మాట ఇస్తే తప్పకుండా నెరవేరుస్తానన్నారు. ఇప్పటికే తాను చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి స్పందన లభిస్తున్నదన్నారు. మేధావులు, విద్యావంతులు నిరుద్యోగులు, రైతులు, తన శ్రేయోభిలాషులు, అభిమానులు తనకు సంపూర్ణ మద్దతు పలికి అగ్గి పెట్ట గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో నాయకులు బెల్లం నరేష్, చారు కీర్తి పాల్గొన్నారు.

పేద ఆర్యవైశ్యులకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తాం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

టిడిపి అధికారంలోకి రాగానే అనంతపురం నగరంలో నివాసం ఉంటున్న నిరుపేద ఆర్యవైశ్యులకు ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్ళు నిర్మించి ఇస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. నగరంలోని కొత్తూరు అమ్మవారిశాలలో బుధవారం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆర్యవైశ్యులు మాట్లాడుతూ ఎన్నికల్లో అనంతపురం టిడిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణలకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు. దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలోని ఆర్యవైశ్యులకు వ్యాపార పరంగా చేయూతనందిస్తామని భరోసా ఇచ్చారు.

జకీవుల్లాతో దగ్గుపాటి ప్రసాద్‌ను సన్మానిస్తున్న నాయకులు

జకీవుల్లాతో కలసి దగ్గుపాటి ప్రచారం

దగ్గుపాటి ప్రసాద్ టిడిపి సీనియర్ నాయకుడు జకీవుల్లాతో కలిసి అనంతపురం నగరంలోని రాణినగర్(8వ డివిజన్)లో ప్రచారం చేశారు. పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో తరలిరావడంతో రాణినగర్ వీధులు పసుపు మయం అయ్యాయి. దగ్గుపాలి జకీవుల్లా, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడుయాదవ్ కలిసి ఇంటింటికీ వెళ్లి కూటమి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి పథకాల గురించి వివరించారు.

బుల్లితెర నటుల సందడి

అనంతపురం నియోజకవర్గ పరిధిలోని ఎ.నారాయణపురం పంచాయతీలో టిడిపికి మద్దతుగా బుల్లితెర నటులు సందడి చేశారు. కార్తీక దీపం ఫేమ్ అర్చన, భవానీ, విక్రమాదిత్యరెడ్డి అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ సతీమణి దగ్గుపాటి శ్రీలక్ష్మీతో కలిసి రోడ్ షో నిర్వహించారు. కాలనీల్లో వీరి రోడ్ షోకు అనూహ్య స్పందన కనిపించింది. రాత్రయినా నటులను చూసేందుకు జనం వేచి ఉన్నారు. కాలనీల్లో వారితో కరచాలనం చేసేందుకు మహిళలు పోటీ పడ్డారు.

ఎమ్మెల్సీ సమక్షంలో వైసిపిలో చేరిక

పామిడి : స్థానిక 14వ వార్డ్‌లో 20 టిడిపి కుటుంబాలు ఎమ్మెల్సీ శివరామరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి సమక్షంలో జిలాన్ ఆధ్వర్యంలో వైసిపిలోకి చేరారు. చేరిన వారు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరామిరెడ్డితేనే సాధ్యమని నమ్మి వైసిపిలో చేరామన్నారు. ఆయన గెలుపు కోసం కలిసికట్టుగా పని చేసి గెలిపిస్తామన్నారు. రాష్ట్రం ప్రగతి పథంలో నడవాలంటే జగనే మరోసారి సిఎం కావాలని తెలిపారు. కార్యక్రమంలో ముస్తఫా, శేఖర్, రాయుడు, కె.రాజు, కె.లక్ష్మీనారాయణ, జయన్న, బాబు, భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే స్థానిక 3వ వార్డులో గుత్తి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి వైసిపి మేనిఫెస్టోను చూపించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అనంతపురం ఎంపీగా శంకరనారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో 3వ వార్డ్ ఇన్‌ఛార్జి రజాక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

గుత్తి : వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా బుధవారం మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఆ పార్టీ డోన్ ఎన్నికల పరిశీలకులు కోనా మురళీధర్‌రెడ్డి, ఆయన సతీమణి కోనా శ్రీలతరెడ్డి, కుమారుడు కోనా నిశాంత్‌రెడ్డి, కౌన్సిలర్ ఎన్.ఫారూఖ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని, ఎంపీగా ఎం.శంకరనారాయణలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. లచ్చానుపల్లి జగనన్న కాలనీలో వైసిపి జిల్లా నాయకులు బళ్లారి రాజ్ కుమార్ రెడ్డి, 7వ వార్డులో కౌన్సిలర్లు వి.వరదరాజులు, అరవిందబాబు, 15వ వార్డులో కౌన్సిలర్ మాతంగి అంజల, 19వ వార్డులో కౌన్సిలర్ కె.సుచరితరెడ్డి, 23వ వార్డులో మున్సి పల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి కుమారులు డి.షఫీ, డి.షరీఫ్, డి.మహబూబ్‌బాషా వైసిపి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శివ, అజీజ్‌ఖాన్, సునీల్‌కుమార్, కెఎం.రంగనాయకులు, లింగారెడ్డి, అరుణ్, కుమార్, భాస్కర్, బాబు పాల్గొన్నారు.

టిడిపి గెలుపును ఎవరూ అడ్డుకోలేరు

పురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజక వర్గంలో టిడిపి గెలుపును ఎవరు అడ్డు కోలేరని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి బాలకృష్ణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన లేపాక్షి మండలంతో పాటు హిందూపురం రూరల్ మండలం, పట్టణంలో పలు ప్రాంతాలలో రోడ్ షో, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా వాసవి ధర్మశాల కన్యక పరమేశ్వరి హాల్ లో ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు బాలకృష్ణ మాట్లాడుతు 2014-19 లో ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి కనీస అభివృద్ధి చేయలేదని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా టిడిపి అధికారంలోకి వస్తుందని, ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చడంతో పాటు హిందూపురం ప్రాంతంతో పాటు పారిశ్రామిక వాడను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న బాలకృష్ణ

వైసిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

వజ్రకరూరు : వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఉరవకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణకు మద్దతుగా బుధవారం ఉరవకొండ మండలంలోని పెద్దముష్టూరు గ్రామంలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించారు. నూతన మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేసి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, గ్రామాలు అభివృద్ధి బాటలో నడవాలన్నా మరోమారు వైసిపికి పట్టం కట్టాలని కోరారు. కూటమి మాయమాటలను నమ్మి మోసపోవద్దని, ఓటుతో బుద్ధి చెప్పాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఓబయ్య, వైసిపి నాయకులు గోవిందు, బోయ వెంకటేశులు, వన్నూరుస్వామి పాల్గొన్నారు.

వైసిపి నుంచి టిడిపిలో చేరిక

పుట్లూరు : మండలంలోని రంగమనాయునిపల్లె వైసిపి నాయకుడు జంగం పెద్దిరాజు బుధవారం వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అతడికి శింగనమల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ అక్క కిన్నెరశ్రీ పసుపు కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి విధి విధానాలు నచ్చక ఆ పార్టీ నుంచి బయటకు వచ్చానని, టిడిపి విజయానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, యూనిట్ సభ్యుడు ఆదినారాయణ రెడ్డి, కోమటికుంట్ల శేఖర్‌రెడ్డి, బూత్ కన్వీనర్ వైకుంఠం లక్ష్మయ్య పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వడదెబ్బకు గురై ఇంట్లోనే చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని మండలంలోని గోపురాజుపల్లి గ్రామానికి చెందిన రవికుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, వాసుదేవరెడ్డి, వెంకటనారాయణరెడ్డి పరామర్శించారు.

రైల్వే షెడ్‌లో టిడిపి నాయకుల ప్రచారం

గుత్తి : పట్టణంలోని రైల్వే డీజిల్ లోకో షెడ్‌లో బుధవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుమ్మనూర్ ఈశ్వర్ రైల్వే అధికారులు, కార్మికులను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అబ్దుల్ జిలానీ, డైరెక్టర్ జక్కా వీరన్న, సర్పంచి పి.భరత్‌కుమార్, న్యాయవాది సోము, నాయకులు పి.రవితేజ, రాజా, వాల్మీకి రమేష్, మాజీ కౌన్సిలర్ సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే టిడిపి నాయకులు ఆలూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో గుత్తి, ఆర్‌ఎస్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రధాన రహదారుల్లో ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంకె.చౌదరి, ఎన్.కేశవనాయుడు, రవితేజ, నారాయణస్వామి, దిల్‌కా శీన, పాల్గొన్నారు.

ఎపిని అంధకారం చేసిన జగన్

నార్పల : గత ఐదేళ్లలో విచ్చలవిడిగా అప్పులు చేసి జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసిందని జిల్లా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు విమర్శించారు. ఆయన బుధవారం టిడిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతుగా స్థానిక చైతన్య కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి శింగనమల ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీని, ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆలం మాట్లాడుతూ చంద్రబాబును సిఎం చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ప్రతాప్‌చౌదరి, ఆలం నాగార్జున నాయుడు, చంద్రబాబు, బాలనాగి నరేష్, ప్రసాద్‌నాయుడు, రామానాయుడు, బ్రహ్మ, ధను, సత్యనారాయణ, శ్రీధర్, భూషణ, లోక, రాము పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ రాముడు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నార్పల : మండలంలోని బి.పప్పూరు, శోధనపల్లి, గుంజేపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని ఎన్నికల పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎంపిడిఒ రాముడు సందర్శించారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలను పరిశీలించి పోలింగ్ నిర్వహణకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచా యతీ కార్యదర్శులు, వీఆర్వోలు, బిఎల్‌ఒలు, సెక్టోరల్ ఆఫీసర్స్‌ను ఆదేశించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పకుండా పాటించేస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. గ్రామ స్థాయిలో పని చేసే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు.

చిరువ్యాపారులకు గొడుగులు వితరణ

వజ్రకరూరు : పొట్టి కూటి కోసం మండుటెండలో రోడ్డు పక్కన కూరగయలు, పండ్లు, పూల వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు బుధవారం అభయ ఫౌండేషన్ సహకారంతో నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. వేసవి కావడంతో వడదెబ్బకు గురికాకుండా నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు ఉరవకొండలో పట్టణంలో 15 మందికి గొడుగులు పంపిణీ చేశారు.

పిడుగుపాటుకు వ్యవసాయ పరికరాలు దగ్ధం

పెద్దపప్పూరు : మండలంలోని వరదాయపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో రైతు ఆదినారాయణరెడ్డి పొలంలోని ఓ కొబ్బరి చెట్టుపై పిడుగు పడడంతో ఆ చెట్టు కింద ఉన్న డ్రిప్పు పరికరాలు, పైపులు, వ్యవసాయ పరికరాలు కాలి బూడిదయ్యాయి. ఉదయం పొలానికి వెళ్లిన రైతు దగ్ధమైన వ్యవసాయ పరికరాలు చూసి ఆవేదన వ్యక్తం చేశాడు.

మద్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-వజ్రకరూరు

అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ కిశోర్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ పోలీసు సిబ్బంది కలిసి బుధవారం విడపన కల్లు మండలంలోని వి.కొత్తకోట గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. సాయంత్రం 4 గంటల సమ యంలో విడపనకల్లు మండలానికి చెందిన పి.సప్తగిరి, ఎం.వెంకటేశులను సోదా చేయగా వారి వద్ద 2016 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు పట్టుబడ్డాయి. దీంతో వారిని అరెస్టు చేసి మద్యం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అలాగే వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో సెబ్ సిఐ ఎం.ప్రవీణ్‌కుమార్‌నాయక్, సిబ్బంది ఎం.హేమంత్‌కుమార్, ఎ.జాన్‌పాల్ పాల్గొన్నారు.

ప్రపంచ రక్తదాతల దినోత్సవం

రాయదుర్గం : పట్టణంలో బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం, రెడ్ క్రాస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సమైక్యాంధ్ర భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాయదుర్గం సబ్ బ్రాంచ్ కార్యదర్శి కెంచే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రక్తదానం చేయడానికి విరివిగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో గుమ్మఘట్ట కార్యదర్శి ఎంజి వీరన్న, మహమ్మద్ అయూబ్, డాక్టర్ రమేష్, రామాంజనేయులు, జగదీష్, పరమేశ్వరప్ప పాల్గొన్నారు.

జాన్ హెన్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సభ్యులు

వైసిపి విజయం కోసం సైనికుల్లా పనిచేయాలి

అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ

ప్రజాశక్తి-పామిడి

ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయం కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేయాలని ఆ పార్టీ అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శంకరనారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ కోరారు. వారు బుధవారం పట్టణంలోని వైసిపి కార్యాలయం లో వార్డు ఇన్‌ఛార్జులు, అబ్జర్వర్లు, మండల కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్లలో సిఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే నూతన మేనిఫెస్టోని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఫ్యాన్ గర్తుకు ఓటు వేసి అనంతపురం ఎంపీగా శంకరనారాయణను, గుంతకల్లు ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలన్నారు. చివరగా ఎపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు వారికి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, పైలా నరసింహ య్య, బోయ గిరిజమ్మ పట్టణంలోని పలు వ్యాపార సంస్థ యజమానులు, భవసార క్షత్రియులతో సమావేశమై ఎన్నికల్లో వైసిపి విజయానికి సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు జానకిరామిరెడ్డి, కొండాపురం సునీల్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, జోజోడే కుమార్, మధుసూదన్‌రెడ్డి, బొట్టు రామచంద్ర, భవసార క్షత్రియ సంఘం ప్రెసిడెంట్ జె.శీన, వైస్ ప్రెసిడెంట్ కేశన్న, బండి శీన, కొండ, శేఖర్, ముకుంద, రవికుమార్, దీపక్ , నాగభూషణం, రఘువీర్, సురేష్ పాల్గొన్నారు.

శంకరనారాయణను సన్మానిస్తున్న వ్యాపారులు

హామీలన్నీ అమలు చేసిన ఘనత జగన్‌దే

ఐదుళ్లుగా ప్రజలను పట్టించుకోని కేశవ్‌ను ఇంటికి పంపండి

వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వ, శంకర నారాయణ

ప్రజాశక్తి-బెళుగుప్ప

2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత వైఎస్. జగన్మోహన్‌రెడ్డిదేనని ఉరవకొండ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో, ప్రస్తుత సిఎం జగన్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులను తానే చేసినట్లుగా స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ డప్పు కొట్టుకుంటూ ఉత్తర కుమారుడి ప్రగల్భాలు పలుకుతున్నారని విమ ర్శించారు. వారు బుధవారం మండలంలోని విరుపాపల్లి, వెంకటాద్రిపల్లి, ఆవులెన్న, బెళుగుప్పతండా, బెలుగుప్ప గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. అభ్యర్థులు ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల కూడళ్లలో జరిగిన బహిరంగ సభల్లో వారు మాట్లాడుతూ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి ఐదేళ్లుగా ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం హైదరాబాద్, విజయవాడ నగరాలకే పరిమితమ య్యారని ధ్వజ మెత్తారు. ప్రజలను ఏ మాత్రం పట్టించుకోని కేశవ్‌కు సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపాలని కోరారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు తేడా గమనించి ఓటు వేయాలని అభ్యర్థిం చారు. వైసిపి పాలనలో అర్హతే ప్రమాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించారని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసినట్లు వెల్లడించారు. మహిళల గౌరవం పెరిగిందని, ప్రతి పథకంలో వారిని భాగస్వామ్యులు చేయడం వల్ల వారిలో భరోసా పెరిగిందన్నారు. ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న త్రిలోకనాథరెడ్డి, మండల కన్వీనర చిన్న మచ్చన్న, పి.శ్రీనివాసులు, సింగిల్‌విండో అధ్యక్షులు బి.శివలింగప్ప, రామాంజనేయులు, జి.శ్రీనివాసులు, పి.నాగిరెడ్డి, సర్పంచి శాలిబాయి గంగ్యానాయక్, ఆనంద్‌నాయక్, జే.రామేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, మారుతిరెడ్డి, ఎర్రిస్వామి, కరుణాకర్, గోవిందరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, తిమ్మారెడ్డి, ఉమాపతి, అశోక్, బాబురెడ్డి, పూల ప్రసాద్, దాసు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న విశ్వ, శంకరనారాయణ

చెల్లి గెలుపు కోసం అక్క ప్రచారం

ప్రజాశక్తి-పుట్లూరు

శింగనమల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ గెలుపు కోసం ఆమె అక్క బండారు కిన్నెరశ్రీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. వడదెబ్బ కారణంగా శ్రావణిశ్రీ నాలుగు రోజుల నుంచి ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో బండారు కిన్నెరశ్రీ బుధవారం మండలంలోని కొండుగారికుంట, రంగనేపల్లి, చాలివేముల, కడవకల్లు, తదితర గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్నారు. ఆమె స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించి రాష్ట్ర అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు కోసం టిడిపిని ఆశీర్వదించాలని కోరారు. మే 13వ తేదీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా బండారు శ్రావణిశ్రీని, ఎంపిగా అంబికా లక్ష్మినారాయణను అఖండ మెజారిటీతో గెలిపించా లని ఓటర్లను అభ్యర్థించారు. ఆమె వెంట నాయకులు సుదర్శన్‌నాయుడు, కులశేఖర్‌రెడ్డి, బాబు, రామచంద్రనాయుడు, వెంకటనాయుడు, తాజ్, గోవర్ధనరాజు, నాగేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, రామమునిరెడ్డి, వాసు, రంగయ్య, శ్రీపతి, జయచంద్రారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బండారు కిన్నెరశ్రీ

జగన్‌రెడ్డిని అధికారం నుంచి దించుతాం

మే 13వ తేదీ సామాజిక విప్లవం చూస్తారు : ఏపీ పెన్షనర్స్ పార్టీ

అనంతలో దగ్గుపాటిని గెలిపించాలని పిలుపు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక వర్గం ఆగ్రహం ఎలా ఉంటుందో.. జూన్ 4వ తేదీ వచ్చే ఫలితాలతో సిఎం జగన్మోహన్‌రెడ్డికి తెలుస్తుందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ చేపట్టిన సుదీర్ఘ యాత్ర బుధవారంతో మగిసింది. ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని డిసెంబర్ 17న అనంతపురం నుంచి ప్రారంభమైన యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా సాగింది. 4700 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న తర్వాత ఈ యాత్ర అనంతపురంలోనే ముగిసింది. ఈ సందర్భంగా హోటల్ మాసినేనిలో ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో అనంతలో దగ్గుపాటి ప్రసాద్‌కు తమ మద్దతు ఉంటుందని నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సుబ్బరాయన్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన చంద్రబాబును కాదని, గత ఎన్నికల్లో జగన్‌ను గెలిపించుకున్నందుకు తాము ఎన్నో ఇబ్బందులు పడ్డామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సమయానికి పింఛను, ఆర్థిక ప్రయోజనాలను చంద్రబాబు అందించారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో ఏనాడూ ఒకటో తేదీన పింఛను ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. 18వ తేదీ వరకు వేచి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. వేతనాలు అందక వద్ధాశ్రమాల్లో ఉండే కొందరు విశ్రాంత ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. కనీసం ఎన్నికల ముందు కూడా తమ సమస్యలు పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పార్టీకి, ముఖ్యమంత్రికి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే పెన్షనర్ల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటవ తేదీన జీతాలు, పెన్షన్ ఖాతాల్లో జమ చేస్తామన్నారు.

ఉమ్మడి ప్రణాళిక పత్రాన్ని ఆవిష్కరిస్తున్న పెన్షనర్ల సంఘం నాయకులు, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

భావితరాల భవిష్యత్తు కోసం సైకిల్‌కు ఓటేద్దాం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి పౌరుడు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కోరారు. ఆయన బుధవారం స్థానిక పార్టీ శ్రేణులతో కలిసి బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లి, ఎస్.కొండాపురం, తదితర గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా తెలుగుతమ్ముళ్లు, మహిళలు సురేంద్రబాబుపై పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. ఎస్.కొండాపురంలో లంబాడీ మహిళలు నృత్యం చేస్తూ వైసిపి అరాచకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. నవరత్నాలు పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అభివృద్ధిలో 50 ఏళ్ల వెనక్కి నెట్టేశారని సురేంద్రబాబు దుయ్యబట్టారు. ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన సహజ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి బటన్ నొక్కుతూ ప్రజలను మోసం చేస్తున్నారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని తీవ్ర ఆక్రోశం వెళ్లగక్కారు. జగన్ ప్రభుత్వం ఇచ్చింది గోరంతైతే పరోక్షంగా ప్రజల వద్ద నుంచి కొండంత వసూలు చేస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇకనైనా అన్ని వర్గాల ప్రజలు గుర్తించి ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలో చించి రాష్ట్ర ప్రయోజనాలు, పిల్లల భవిష్యత్తు కోసం పాటు పడే పార్టీకే మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థించారు.

లంబాడీ మహిళలతో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సురేంద్రబాబు

ప్రచారం చేస్తున గుమ్మనూరు జయరామ్ సోదరులు

'గుమ్మనూరు'కు మద్దతుగా తమ్ముళ్ల విస్తృత ప్రచారం

పామిడి : టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం తెలుగుతమ్ముళ్లు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. టిడిపి యువ నేత గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు మహేంద్ర ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని జి.కొట్టాల, కాలాపురం, కోనేపల్లి, జిఎ.కొట్టాల, కత్రిమల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచకాలను ప్రజలకు వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గుంతకల్లు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరామ్‌ను, అనంతపురం ఎంపీగా అంబికా లక్ష్మినారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాలాపురం గ్రామం లో 20 కుటుంబాలు వారి సమక్షంలో టిడిపిలో చేరగా పసుపు కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'అనంత'కు సగర సంఘం మద్దతు

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డికి సగర(ఉప్పర) సంక్షేమ సంఘం మద్దతు తెలిపింది. ఈ మేరకు బుధవారం నగరంలోని అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సత్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల్లో అనంతకు తమ వంతు మద్దతు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సగర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రామలింగయ్య, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి తిరుపతయ్య, నవీన్ కుమార్, ఆంజనేయులు, రామచంద్రప్ప, డాక్టర్ శాంతనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న సగర సంఘం నాయకులు